క్లుప్తంగా

గంగమ్మ సేవలో భూమన అభినయ్‌రెడ్డి



గంగమ్మ సేవలో భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి కల్చరల్: డెప్యూటీ మేయర్, వైఎస్సార్ సీపీ తిరుపతి నియోజకవర్గం సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి శుక్రవారం శ్రీతాతయ్య గుంట గంగమ్మను దర్శించుకొని పూజలు నిర్వహించారు. టీడీపీ, జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గంగమ్మ తల్లిని దర్శించుకున్నారు. దీనికి ముందు ఈయన అలిపిరి శ్రీవారి పాదాల వద్ద స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం కపిలతీర్థంలోని శ్రీకపిలేశ్వర స్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

ఎస్‌జీఎస్‌లో సీపీఆర్‌పై అవగాహన



సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న స్విమ్స్ వైద్యులు

తిరుపతి సిటీ: ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు కార్డియో పల్మనరీ రిససిటేషన్(సీపీఆర్)పై స్విమ్స్ వైద్యులు అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ బి.సత్యనారాయణ మాట్లాడుతూ గుండె పోటు లేదా కార్డియాక్ అరెస్ట్ వచ్చిన వ్యక్తికి వైద్య పరీక్షలు అందేవరకు ప్రాణాలను రక్షించే విధానమే సీపీఆర్ అని తెలిపారు. ప్రతి విద్యార్థి సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. స్విమ్స్ వైద్యులు డాక్టర్ వి.చంద్రశేఖర్ సీపీఆర్ విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఐ.తిరుపాల్, చంద్రకేశవులు, పరమేశ్వర్, శివకుమార్, సులోచనా రాణి పాల్గొన్నారు.

బీజేపీ, మిత్రపక్షాలను ఓడిద్దాం...



మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి

తిరుపతి కల్చరల్: రానున్న ఎన్నికల్లో బీజేపీ, దాని మిత్రపక్షాలను ఓడించి తద్వారా కార్మిక చట్టాలను కాపాడుకుందామని, లేబర్ కోడ్‌ల రద్దుకై పోరాడుదామని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గంధమనేని శివయ్య భవన్‌లో శుక్రవారం టాక్సీ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధం కావాలని కోరారు. ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి ఎన్‌డీ.రవి, టాక్సీ యూనియన జిల్లా అధ్యక్షుడు సురేష్, రైల్వే బాల పాల్గొన్నారు.


ముగిసిన నామినేషన్ల ప్రక్రియ



నామినేషన్లు దాఖలు చేస్తున్న న్యాయవాదులు

తిరుపతి లీగల్: తిరుపతి న్యాయవాద సంఘం కార్యవర్గ పదవులకు ఈ నెల 28వ తేదీన జరుగనున్న ఎన్నికల్లో వివిధ పోస్టులకు పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం ముగిసిందని ఎన్నికల అధికారి వి.లక్ష్మన్న తెలిపారు. అధ్యక్ష పదవికి న్యాయవాదులు టి.గోపీచంద్, ఓ.రాజమాణిక్యం, ఉపాధ్యక్ష పదవికి వి.భవాని శంకర్, ఓ.మునెయ్య, ప్రధాన కార్యదర్శి పదవికి జోసెఫ్ మార్టిన్, వై.షణ్ముగం నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు. సంయుక్త కార్యదర్శి పదవికి పి.మంజుల, కోశాధికారి పదవికి శ్రీనాథ్‌ప్రసాద్, గ్రంథాలయ కార్యదర్శి పదవికి వి.కృష్ణప్రియ, క్రీడలు సాంస్కృతిక కార్యదర్శి పదవికి టి.చంద్రమోహన్, మహిళా మెంబర్ పదవికి ఎస్.వసుమతి మాత్రం ఒక్కొక్కరు నామినేషన్లు దాఖలు చేశారని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల్లో 964 మంది న్యాయవాదులకు ఓటు హక్కు ఉన్నట్లు ఆయన తెలిపారు.

పేదల పక్షపాతి సీఎం జగనన్న



పట్టాలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ తదితరులు

తిరుపతి తుడా: పేదల పక్షపాతి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కార్పొరేటర్ గంగవరం కోటేశ్వరమ్మ అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని 47 డివిజన్ వార్డు ఎర్రమిట్టా సచివాలయంలో శుక్రవారం ఉదయం లబ్ధిదారులకు ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. కార్పొరేటర్‌తో పాటు వైఎస్సార్ సీపీ నాయకులు విడగొట్టే రమణ, సురేష్ రెడ్డి, టౌన్ బ్యాంక్ డైరెక్టర్, గోపీ, బుజ్జమ్మ, వార్డు సచివాలయం సిబ్బంది నవీన్, సురేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణం చారిత్రాత్మకం



నవోదయకాలనీలో సీసీరోడ్లను ప్రారంభిస్తున్న డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష తదితరులు



జీవకోనలో నిర్మించిన సీసీరోడ్డును ప్రారంభిస్తున్న అభినయ్‌రెడ్డి, మేయర్ శిరీష, కమిషనర్ అదితిసింగ్

- రోడ్ల నిర్మాణంలో తిరుపతి రికార్డుకెక్కింది
- జీవకోనలో సీసీరోడ్లు ప్రారంభం
- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: నలభయ్యేళ్లల్లో ఎవ్వరికీ సాధ్యం కాని విధంగా నగరంలో నిర్మించిన మాస్టర్‌ప్లాన్ రోడ్ల నిర్మాణం దేశంలోనే తిరుపతి రికార్డులకెక్కిందని డిప్యూటీ మేయర్, తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. తిరుపతి నవోదయకాలనీ, జీవకోన, సత్యనారాయణపురం ప్రాంతాల్లో నిర్మించిన 40 అడుగుల సీసీరోడ్లను అభినయ్‌రెడ్డితోపాటు మేయర్ డాక్టర్ శిరీష, కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్, స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎస్‌కే బాబు, టౌన్‌బ్యాంక్ చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి, కార్పొరేటర్లు కేతం జానకి, పుల్లూరు అమర్‌నాథ్‌రెడ్డి, కోటేశ్వరమ్మ, కోటూరు ఆంజినేయులు ప్రారంభించారు.

ఈ సందర్భంగా భూమన అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ సత్యనారాయణపురం జంక్షన్ నుండి తిరుమల బైపాస్ రోడ్డు వరకు రూ.1.64 కోట్లతో తాగు నీటి పైప్ లైన్, మురుగునీటి కాలువలు, సీసీ రోడ్డును, అదేవిధంగా సత్యనారాయణపురం సర్కిల్ నుండి జీవకోన అంబేద్కర్ విగ్రహం వరకు మరో సీసీ రోడ్డును నిర్మించామన్నారు. అదేవిధంగా నవోదయ కాలనీ వద్ద రూ.53 లక్షలతో ప్రయోగాత్మకంగా పరం పేవర్స్ రోడ్డును ప్రారంభించామని, ఈ రోడ్డుపై వర్షం నీరు కూడా నిల్వ ఉండకుండా భూమిలోకి ఇంకిపోతుందన్నారు. తిరుపతి నగరంలో ఇప్పటికే 20 మాస్టర్ ప్లాన్ రోడ్లు, 8 ఫ్రీలెఫ్టులు, 10 స్లిప్ వే రోడ్లను నిర్మించామని, రహదారుల నిర్మాణాలతో తిరుపతి నగరం రోజురోజుకి అభివృద్ధి వైపు దూసుకెళ్తోందన్నారు. తిరుపతి నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు నిరంతరం శ్రమిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ తిరుమాలిక మోహన్, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డీఈఈలు అన్నారెడ్డి విజయకుమార్ రెడ్డి, సంజీవ్ కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, నాయకులు తలారి రాజేంద్ర, పాముల రమేష్ రెడ్డి, బాలిశెట్టి కిషోర్, మద్దాలి శేఖర్, రెడ్డప్ప, కోటి, రమణ, కిరణ్‌రాయల్, పుష్పా చౌదరి, శారద, భాగ్యమ్మ, కవిత, కాంట్రాక్టర్లు అప్పాను సురేంద్రనాథ్‌రెడ్డి, సనత్ కుమార్ పాల్గొన్నారు.



సత్యనారాయణపురంలో నిర్మించిన సీసీరోడ్డు ప్రారంభోత్సవం

ఏపీ హంస సంఘానికి ప్రభుత్వ గుర్తింపు



జిల్లా కలెక్టర్ నుంచి ధ్రువీకరణ పత్రం స్వీకరిస్తున్న హంస నాయకులు

తిరుపతి తుడా: ఏపీ హంస సంఘానికి ప్రభుత్వ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా మెడికల్, హెల్త్ శాఖలో ఎప్పటికప్పుడు సమస్యలపై పోరాటాలకు నాయకత్వం వహించి పలు పరిష్కారాలు సాధించామన్నారు. గుర్తింపు లభించిన సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, ఎస్వీఆర్ఆర్ రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవి ప్రభు, ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖర్, ప్రభుత్వ మెటర్నిటీ సూపరింటెండెంట్ డాక్టర్ పార్థసారథి, డీఎంఅండ్‌హెచ్‌వో శ్రీహరిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా హంస అధ్యక్షుడు రాజా, ఉపాధ్యక్షుడు ఇమ్రాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి టాటాబాయ్, జిల్లా నాయకులు రీటా, రాజేష్, భాస్కర్, రోహిణి, రాజేశ్వరి పాల్గొన్నారు.

నేడు సీనియర్ న్యాయవాది చిత్రపటం ఆవిష్కరణ

తిరుపతి లీగల్: తిరుపతిలో సీనియర్ న్యాయవాది దివంగత కేఎస్ శ్రీధర్ చిత్రపటం ఆవిష్కరణ కార్యక్రమం శనివారం సాయంత్రం 6.30 గంటలకు కరకంబాడి రోడ్డులోని అట్లాంటిస్ వరల్డ్ స్కూల్‌లో నిర్వహించనున్నట్లు న్యాయవాది కేఎస్.వాసు శుక్రవారం మీడియాకు తెలిపారు. ఫొటో ఆవిష్కరణ కార్యక్రమానికి టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ యు.దుర్గప్రసాదరావు, జస్టిస్ బి.శ్యాం సుందర్ హాజరు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు.

మహిళలు అవకాశాలను అందిపుచ్చుకోవాలి

తిరుపతి కల్చరల్: మహిళలు అన్ని రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకోవాలని, అలాగే సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షురాలు వీఆర్.జ్యోతి పిలుపు నిచ్చారు. ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో శుక్రవారం అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకురాలు అన్నపూర్ణమ్మ పీఓడబ్ల్యూ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆర్.హరికృష్ణ, ఆర్.వెంకయ్య, పి.వెంకటరత్నం, శోభ, ఉష, భారతి, విజయకుమార్, మునికుమార్, పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్ణయంపై హర్షం



తిరుపతి అర్బన్: ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారులకు సంబంధించి గ్రేడ్–2 వీఆర్‌ఓల ప్రొబేషన్‌కి చెందిన సర్వే ఎగ్జామ్స్, సీపీటీ పాస్ కావడానికి ఏడాది సమయం ఇస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షనీయమని తిరుపతి డివిజన్ వీఆర్‌ఓల సంఘం అధ్యక్షుడు చెంగల్‌రాయలు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు వెల్లడించడం సంతోషంగా ఉందని చెప్పారు. రాష్ట్రంలో 800 మంది గ్రేడ్–2 వీఆర్‌ఓల ప్రొబేషన్ డిక్లేర్ విషయంలో సానుకూల నిర్ణయాన్ని ప్రభుత్వం ప్రకటించడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

సీఎం జగనన్న పేదల పక్షపాతి



లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేస్తున్న మేయర్ శిరీష



1, 50వ డివిజన్లలో రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేస్తున్న కార్పొరేటర్లు

తిరుపతి మంగళం: పేదల పక్షపాతి రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని 27వ డివిజన్ వార్డు సచివాలయంలో శుక్రవారం తిరుపతి నగర మేయర్ డాక్టర్ శిరీష పాల్గొని లబ్ధిదారులకు ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. అలాగే 1, 50వ డివిజన్లలోని లబ్ధిదారులకు కార్పొరేటర్లు ఆదం రాధాకృష్ణారెడ్డి, బోకం అనీల్‌కుమార్‌లు పత్రాలను అందజేశారు. మేయర్ శిరీష మాట్లాడుతూ 27వ డివిజన్ పరిధిలో 202 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తులసియాదవ్, భరణియాదవ్, చింతా రమేష్, గీత యాదవ్, మునిశేఖర్, గజేంద్ర, నాగేశ్వరరావు, కుప్పయ్య, చెంగల్రాయులు వార్డు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సర్పంచ్‌కు పరామర్శ



సర్పంచ్ శంకర్‌రెడ్డిని పరామర్శిస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

భాకరాపేట: అనారోగ్యం కారణంగా ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న దిగవూరు సర్పంచ్ శంకర్‌రెడ్డిని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వారి ఇంటికి వెళ్లి శుక్రవారం పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. అలాగే చిన్నగొట్టిగల్లులకు చెందిన పార్టీ కార్యకర్త అహ్మద్‌ను పరామర్శించి ఆరోగ్యం బాగా చూసుకోవాలని సూచించారు. ఎంపీపీ బాలం యుగంధర్ రెడ్డి, సీడీసీఎంఎస్ చైర్మన్ సహదేవరెడ్డి ఉన్నారు.

● చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చొరవ

ఎస్వీనగర్‌కు నిషేధిత జాబితా నుంచి విముక్తి



ఎస్వీనగర్‌లో కలెక్టర్ ప్రొసీడింగ్స్‌ను గ్రామస్తులకు అందిస్తున్న మోహిత్‌రెడ్డి



జగనన్న సమావేశ మందిరాన్ని ప్రారంభిస్తూ....

- సర్వే నంబర్ 534 గ్రామకంఠంగా మార్పు
- జిల్లా కలెక్టర్ రిజిస్ట్రేషన్ ప్రొసీడింగ్ పత్రాలు జారీ

తిరుపతి రూరల్: తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చొరవతో తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్లపల్లి పంచాయతీ పరిధిలోని ఎస్వీనగర్‌లో 40 ఏళ్ల నాటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ఈ మేరకు రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పిస్తూ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ప్రొసీడింగ్స్ జారీ చేశారు. శుక్రవారం ఎస్వీ నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ కలెక్టర్ జారీ చేసిన ప్రొసీడింగ్స్ కాపీలను, ఇంటి హక్కు పత్రాలను చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అందజేశారు. ఈ క్రమంలో ఎస్వీ నగర్ ప్రజలు సంబరాల్లో మునిగితేలారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. సర్వే నంబర్ 534ను తోపు పోరంబోకు స్థలాన్ని నిషేధిత జాబితా నుంచి గ్రామకంఠంగా మార్పు చేస్తూ 5.26 ఎకరాల్లో ఏర్పాటైన నివాసాలకు రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు లభించింది. తొలుత రూ.3 లక్షలతో నిర్మించిన జగనన్న సమావేశ మందిరాన్ని తుడా చైర్మన్ ప్రారంభించారు. నిరుపేదలకు ప్రభుత్వం హక్కు కల్పించిన ఇళ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఏళ్ల నాటి సమస్య అందరి ఐక్యతతో పరిష్కారానికి నోచుకుందని తెలిపారు. ఈ ప్రక్రియలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కృషి ఎనలేనిదని కొనియాడారు. తన రాజకీయ జీవతం పెరుమాళ్లపల్లి పంచాయతీ పెట్టిన భిక్షగా మోహిత్‌రెడ్డి అభివర్ణించారు. అందరి ఆశీస్సులతోనే ఎంపీటీసీగా ప్రారంభమై, ఎంపీపీగా, తుడా చైర్మన్‌గా, నేడు సమన్వయకర్తగా ముందుకు వస్తున్నాను.. అందరి ఆదరాభిమానాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. తిరుపతి రూరల్ ఎంపీపీ వేముల యశోద, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కొత్తపాటి మునీశ్వర్ రెడ్డి, సర్పంచ్ జోగి మోహన్, ఉప సర్పంచ్ వెంకట రమణా రెడ్డి, తహశీల్దార్ మెహబూబా చాంద్‌బీ, సీనియర్ జర్నలిస్ట్ ఆదిమూలం, నాయకులు, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి



కృష్ణారెడ్డి చైతన్య స్కూల్ ఉపాధ్యాయులు నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న అభినయ్‌రెడ్డి



సిద్ధార్థ కళాశాల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: దేశంలోని నగరాలే ఆశ్చర్యపోయేలా తిరుపతి నగరాన్ని అభివృద్ధి చేశామని డిప్యూటీ మేయర్, వైఎస్సార్ సీపీ తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్ రెడ్డి సగర్వంగా చెప్పారు. శుక్రవారం సిద్ధార్థ ఎడ్యుకేషనల్ అకాడమీ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ ఉపాధ్యాయులు, రాఘవేంద్ర నగర్‌లోని కృష్ణారెడ్డి చైతన్య స్కూల్ ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తిరుపతి నగరంలో చేసిన అభివృద్ధికి ఆకర్షితులయ్యామని, ఇంతటి ఆలోచనపరుడైన అభినయ్‌రెడ్డిని సత్కరించుకోవాలన్న ఉద్దేశంతో ఆత్మీయ సమావేశం నిర్వహించామని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ నగరం ఊహించని విధంగా అభివృద్ధి చెందింది కాబట్టే నేడు విద్య, వైద్యంతోపాటు ఐటీ కంపెనీలు సైతం తిరుపతి వైపు చూస్తున్నాయన్నారు. భవిష్యత్తులో మరో 14మాస్టర్ ప్లాన్ రోడ్లు నిర్మించే ప్రణాళికలు కూడా రూపొందించామన్నారు. తిరుపతిని నేరరహిత నగరంగా మార్చడానికి ఆధునిక టెక్నాలజీ ఉపయోగించి 4వేల సీసీ కెమెరాలతో నిఘా నీడలో ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నానని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కులాలను చూసి ఓట్లు వేయకుండా తిరుపతిలో చేసిన అభివృద్ధిని చూసి ఓట్లు వేసి గెలిపించాలని అభినయ్‌రెడ్డి అభ్యర్థించారు. తిరుపతిలో చేసిన అభివృద్ధికి చరిత్రలో నిలిచిపోతావ్ అభినయ్ అంటూ ఉపాధ్యాయులు దుశ్శాలువాలు కప్పి అభినందించారు.

మహిళావర్సిటీలో ముగిసిన టెక్‌ఫెస్ట్



టెక్ ఫెస్ట్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

తిరుపతి సిటీ: పద్మావతి మహిళా వర్సిటీలో రెండు రోజులుగా నిర్వహించిన టెక్‌ఫెస్ట్ ఈవెంట్ శుక్రవారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ డి.దామోదర్ విచ్చేసి సోలార్ ఎనర్జీ ప్రాముఖ్యత, ఎనర్జీ కన్జర్వేషన్, ఆవిష్కరణ ఆవశ్యకతలపై ఇంజినీరింగ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం రెండు రోజులుగా జరిగిన క్విజ్ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. టెక్‌ఫెస్ట్‌కు సంబంధించిన విద్యుత్ ఉత్సవ్, మకరేనా ప్రొసీడింగ్స్ అనే పుస్తకాలను ఆవిష్కరించారు. రిజిస్ట్రార్ రజనీ, పి.గోపాల్ రెడ్డి, ఇంజినీర్ దేవేంద్రనాథ్‌రెడ్డి, పి.మల్లికార్జున్, వీరారెడ్డి, డి.నర్మిత, స్నేహలత, శృతి, వాసవి పాల్గొన్నారు.

పల్లెల్లోని ఆలయాలకు, మసీదులకు మైక్ సెట్లు



తలారిపల్లిలో ఆలయానికి మైక్ సెట్ అందజేస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

- 22 పంచాయతీల్లో 209 గ్రామాలకు మైక్ సెట్లు వితరణ

పాకాల: మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న ఆలయాలకు, మసీదులకు మైక్ సెట్లు అందజేశారు. శుక్రవారం చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి చేతుల మీదుగా మైక్ సెట్లను అందజేశారు. ఎమ్మెల్యే సహకారంతో మండలంలోని 22 పంచాయతీల్లో 209 గ్రామాల్లో ఉన్న ఆలయాలకు, పలు మసీదులకు ఉచితంగా మైక్ సెట్లను అందజేశారు.

దారి సమస్యకు శాశ్వత పరిష్కారం

మండలంలోని పేరసానిపల్లి గ్రామానికి సుమారు 50 సంవత్సరాలుగా సరైన రోడ్డు మార్గం లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గతంలో గడపగడపకు కార్యక్రమం జరిగిన సమయంలో దారి సమస్యను తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. దారి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే రూ.25 లక్షల బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులను విడుదల చేశారు. శుక్రవారం హర్షిత్‌రెడ్డి చేతుల మీదుగా రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. పేరసాని పల్లి గ్రామస్తులు రోడ్డు సమస్య పరిష్కారం కావడంతో హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక గ్రామస్తులు హర్షిత్‌రెడ్డికి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.

రేపు బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం

తిరుపతి కల్చరల్: శ్రీవెంకట గాయత్రి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో రెడ్డిరెడ్డి కాలనీలోని ట్రస్ట్ కార్యాలయంలో ఆదివారం ఉదయం 9 గంటలకు నిర్వహించే బ్రాహ్మణ మిత్రుల ఆత్మీయ సమావేశానికి బ్రాహ్మణులందరూ హాజరై జయప్రదం చేయాలని ఆ ట్రస్ట్ చైర్మన్ సీఆర్‌కే శేషగిరిరావు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి నియోజకవర్గం సమన్వయకర్త, డెప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి హాజరు కానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డు, వైఎస్సార్ రక్షణ, ఇంటి స్థలాలు, ఓటర్ కార్డు, పెన్షన్స్, సొసైటీ రుణాలపై చర్చించి తద్వారా బ్రాహ్మణ మిత్రుల అభ్యున్నతికి తగు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

కుక్కల దాడిలో చుక్కల దుప్పికి గాయాలు

చంద్రగిరి: కుక్కల దాడిలో చుక్కల దుప్పి గాయాలపాలైన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. శుక్రవారం ఉదయం చంద్రగిరిలోని జనావాసాల్లోకి వచ్చిన చుక్కల దుప్పిని కుక్కలు వెంటాడాయి. ఈ క్రమంలో దుప్పి గాయాలపాలై అరుణకాలనీ సమీపంలోని ఓ గుంతలో పడిపోయింది. అటుగా వెళ్తున్న వాకర్స్ గాయాలపాలైన దుప్పిని గమనించి రక్షించారు. అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో డీఆర్‌ఓ చిన్నబాబు తన సిబ్బందితో కలసి దుప్పికి వైద్య చికిత్స నిమిత్తం ఎస్వీ జూపార్కుకు తరలించారు.

8 మందికి జరిమానా

తిరుపతి లీగల్: మద్యం మత్తులో వాహనాలు నిర్లక్ష్యంగా నడుపుతున్న 8 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధిస్తూ తిరుపతి నాలుగో అదనపు జూనియర్ సివిల్ జడ్జి గ్రంధి శ్రీనివాస్ శుక్రవారం తీర్పు చెప్పారు. తిరుపతి ట్రాఫిక్ పోలీసులు 8 మందిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు.

క్లుప్తంగా

వినియోగదారులు హక్కులు తెలుసుకోవాలి

పాకాల: వినియోగదారులు హక్కులు తెలుసుకుని కొనుగోలు చేయాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మొహిద్దీన్‌బాషా తెలిపారు. శుక్రవారం స్థానిక కళాశాలలో ప్రపంచ వినియోగదారుల హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐక్యుఏసీ కో–ఆర్డినేటర్ డాక్టర్ రమేష్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. కన్స్యూమర్ క్లబ్ కో–ఆర్డినేటర్ డాక్టర్ మాసిలామణి, అధ్యాపకులు డాక్టర్ రమణమ్మ, విష్ణుప్రియ, వినోద్, లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

ఆలయాలు, మసీదులు, చర్చిలకు మైక్‌సెట్లు అందజేత



మైక్‌సెట్ అందజేస్తున్న మండల ఇన్‌చార్జి నల్లందుల సుధాకర్‌రెడ్డి

రామచంద్రాపురం: మండలంలోని హిందూ దేవాలయాలు, మసీదులు, చర్చిలకు ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, జడ్పీటీసీ ఢిల్లీ భానుకుమార్ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డిలతో కలసి తుడా చైర్మన్, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి నల్లందుల సుధాకర్‌రెడ్డి శుక్రవారం మైక్‌సెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 125 హిందూ దేవాలయాలు, 7 మసీదులు, 9 చర్చిలకు మైక్‌సెట్లు ఇచ్చినట్లు తెలిపారు. వైఎస్ఆర్ సీపీ నాయకులు పవన్‌కుమార్‌రెడ్డి, వేణునాథరెడ్డి, గురుస్వామి రెడ్డి, శంకర్‌రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, శివశంకర్‌రెడ్డి, బాబు రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, అశోక్, సుధాకర్, వెంకటేష్, శ్రీనివాసులు, రామకృష్ణారెడ్డి, పుష్పకాంత్‌రెడ్డి, మురళి, యశ్వంత్, డివిజన్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారా మిలిటరీ బలగాల కవాతు

చంద్రగిరి: రానున్న సాధారణ సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు వారి ఓటు ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలని సీఐ రామయ్య అన్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా శుక్రవారం చంద్రగిరికి 60 మంది పారా మిలిటరీ సిబ్బంది విధులకు హాజరయ్యారు పారా మిలిటరీతో కలసి పట్టణ ప్రధాన వీధుల్లో కవాతు నిర్వహించారు. మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేకంగా చెక్‌పోస్టులను ఏర్పాటు చేస్తామని, ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని సీఐ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రవీంద్ర నాయక్, అనిత పాల్గొన్నారు.

కుక్కల దాడిలో చుక్కల దుప్పికి గాయాలు



గాయపడిన చుక్కల దుప్పి

చంద్రగిరి: కుక్కల దాడిలో చుక్కల దుప్పి గాయాలపాలైన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. శుక్రవారం ఉదయం చంద్రగిరిలోని జనావాసాల్లోకి వచ్చిన చుక్కల దుప్పిని కుక్కలు వెంటాడాయి. ఈ క్రమంలో దుప్పి గాయాలపాలై అరుణకాలనీ సమీపంలోని ఓ గుంతలో పడిపోయింది. అటుగా వెళ్తున్న వాకర్స్ గాయాలపాలైన దుప్పిని గమనించి రక్షించారు. అనంతరం అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో డీఆర్ఓ చిన్నబాబు తన సిబ్బందితో కలసి దుప్పికి వైద్య చికిత్స నిమిత్తం తిరుపతి ఎస్వీ జూపార్కుకు తరలించారు.

శ్రీమూలస్థాన ఎల్లమ్మకు వెండి కలశం

చంద్రగిరి: గ్రామదేవత శ్రీమూలస్థాన ఎల్లమ్మ అమ్మవారి ఆలయానికి దాతలు వెండి కలశాన్ని శుక్రవారం బహూకరించినట్లు ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. తిరుపతికి చెందిన కనుమూరి రాజేశ్వరి శుక్రవారం 529 గ్రాముల బరువు గల వెండి కలశంతోపాటు అమ్మవారికి సారెను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్‌తో పాటు ఈఓ రామకృష్ణారెడ్డి దర్శన ఏర్పాట్లు చేశారు.

మహిళలకు జగనన్న తోడ్పాటు

మహిళలకు జగనన్న తోడ్పాటు
- అక్క చెల్లెమ్మల భవిత మార్పు
- మహిళల ఆర్థికాభివృద్ధికి వైఎస్ఆర్ చేయూత
- తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



వైఎస్ఆర్ చేయూత సభలో మాట్లాడుతున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

భాకరాపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న అమలు చేసిన పథకాలతో అక్క చెల్లెమ్మల భవిత మారిందని తద్వారా మహిళలకు జగనన్న తోడ్పాటు లభించిందని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చిన్నగొట్టిగల్లు మండల కేంద్రంలో జగనన్న సమావేశ మందిరంలో 4వ విడత వైఎస్ఆర్ చేయూత చెక్కులను చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో పొందిన లబ్ధికి రుణం తీర్చుకునే అవకాశం ఆసన్నమైందన్నారు. సీఎం జగనన్నకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, ప్రకటించిన హామీలను పవిత్రంగా భావించి అమలు చేసే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. హామీల అమలు నిరంతరంగా కొనసాగుతుందని, సీఎం జగనన్నను ఆదరిస్తే మంచి పాలన కొనసాగిస్తారన్నారు. మహిళల కష్టాలను గుర్తించిన సీఎం చేయూత పథకం ద్వారా వారిని ఆదుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగేళ్లలో 26.95 లక్షల మంది మహిళలకు రూ.19,159 కోట్లు పంపిణీ చేశారన్నారు. చిన్నగొట్టిగల్లు మండలంలో నాలుగేళ్లలో 1266 మందికి రూ.8.97 కోట్లు పంపిణీ చేశామన్నారు. 45–60 మధ్య వయసున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అక్క చెల్లెమ్మలకు లబ్ధి చేకూరిందన్నారు. ఆసరా, సున్నావడ్డీ రుణాలు, చేయూత, జగనన్న తోడు, బ్యాంకు లింకేజీ, జగనన్న ఇల్లు పథకాలతో మహిళలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు తెలియజేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న సీఎంగా చరిత్రలో నిలిచిపోతారని ప్రశంసించారు. గత ప్రభుత్వంలో ప్రతిపక్ష పార్టీ నాయకుడు ఇచ్చిన మాటలను విస్మరించి ప్రజలను మోసగించారని తూర్పారబట్టారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో వందల సీసీ రోడ్లు, కాలువలు, ప్రభుత్వ కార్యాలయాలు, తదితర అభివృద్ధి పనులు చేపట్టాం... వ్యక్తిగతంగా ప్రజలకు కరోనా కాలంలో అండగా నిలిచామన్నారు. పండుగల సమయంలో కానుకలు అందజేశామని వెల్లడించారు. మరింత అభివృద్ధికి కృషి చేస్తానని, ఆదరించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి, సీడీసీఎంఎస్ చైర్మన్ సహదేవరెడ్డి, జడ్పీటీసీ స్వరూప, వైస్ ఎంపీపీ దామోదర్‌రెడ్డి, కొండారెడ్డి, ఖదీర్‌అహ్మద్, ఎంపీడీవో దేవేంద్రబాబు, ఈవోపీఆర్‌డీ సోమశేఖర్ రెడ్డి, ఏపీఎం కుమార్‌స్వామి, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



వైఎస్ఆర్ చేయూత చెక్కును మహిళలకు అందజేస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



చిన్నగొట్టిగల్లులో వైఎస్ఆర్ చేయూత సభకు హాజరైన మహిళలు

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వినియోగించుకోండి

పాకాల: ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఆదివారం నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మారసాని విజయ్‌బాబు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ చెన్నై శంకర నేత్రాలయ ఆస్పత్రి వారి మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్ సహకారంతో ఈ నెల 17వ తేదీన (ఆదివారం) ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శిబిరానికి వచ్చే వారు ఉదయం 8 గంటలకు హాజరవ్వాలని, తప్పని సరిగా ఆధార్‌కార్డును తమ వెంట తీసుకుని రావాలన్నారు. వివరాలకు ఫోన్ నెంబర్ 81433 37722లో సమాచారం పొందవచ్చని తెలిపారు.

ఎమ్మెల్యే పెళ్లికానుక అందజేత



వరుడి తల్లిదండ్రులకు పెళ్లికానుక అందజేస్తున్న నాయకులు

రామచంద్రాపురం: సొరకాయలపాలెం పంచాయతీ చల్లావారిపల్లి గ్రామంలో త్వరలో వివాహం చేసుకోనున్న వరుడు నవీన్‌కు మండల ఇన్‌చార్జి నల్లందుల సుధాకర్‌రెడ్డి, జడ్పీటీసీ ఢిల్లీ భానుకుమార్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, నాయకులు కోటీ శుక్రవారం ఎమ్మెల్యే పెళ్లికానుక అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తమ సొంత నిధులతో చంద్రగిరి నియోజకవర్గంలో వివాహం చేసుకోబోతున్న వధూవరులకు పట్టు వస్త్రాలు, బంగారు తాళిబొట్టు, వెండి మెట్టెలు, పసుపు కుంకుమ, పెళ్లికుమార్తెకు గాజులు, గ్రీటింగ్ కార్డు, తిరుమల శ్రీవారి ప్రసాదాలను అందిస్తున్నట్లు తెలిపారు.

చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చొరవ

ఎస్వీనగర్‌కు నిషేధిత జాబితా నుంచి విముక్తి



ఎస్వీనగర్‌లో కలెక్టర్ ప్రొసీడింగ్స్‌ను గ్రామస్తులకు అందిస్తున్న తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి



జగనన్న సమావేశ మందిరాన్ని ప్రారంభిస్తూ....

- సర్వే నంబర్ 534 గ్రామకంఠంగా మార్పు
- జిల్లా కలెక్టర్ రిజిస్ట్రేషన్ ప్రొసీడింగ్ పత్రాలు జారీ

తిరుపతి రూరల్: తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చొరవతో తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్లపల్లి పంచాయతీ పరిధిలోని ఎస్వీనగర్‌లో 40 ఏళ్ల నాటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ఈ మేరకు రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పిస్తూ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ప్రొసీడింగ్స్ జారీ చేశారు. శుక్రవారం ఎస్వీ నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ కలెక్టర్ జారీ చేసిన ప్రొసీడింగ్స్ కాపీలను, ఇంటి హక్కు పత్రాలను చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అందజేశారు. ఈ క్రమంలో ఎస్వీ నగర్ ప్రజలు సంబరాల్లో మునిగితేలారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. సర్వే నంబర్ 534ను తోపు పోరంబోకు స్థలాన్ని నిషేధిత జాబితా నుంచి గ్రామకంఠంగా మార్పు చేస్తూ 5.26 ఎకరాల్లో ఏర్పాటైన నివాసాలకు రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు లభించింది. తొలుత రూ.3 లక్షలతో నిర్మించిన జగనన్న సమావేశ మందిరాన్ని తుడా చైర్మన్ ప్రారంభించారు. నిరుపేదలకు ప్రభుత్వం హక్కు కల్పించిన ఇళ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఏళ్ల నాటి సమస్య అందరి ఐక్యతతో పరిష్కారానికి నోచుకుందని తెలిపారు. ఈ ప్రక్రియలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కృషి ఎనలేనిదని కొనియాడారు. తన రాజకీయ జీవతం పెరుమాళ్లపల్లి పంచాయతీ పెట్టిన భిక్షగా మోహిత్‌రెడ్డి అభివర్ణించారు. అందరి ఆశీస్సులతోనే ఎంపీటీసీగా ప్రారంభమై, ఎంపీపీగా, తుడా చైర్మన్‌గా, నేడు సమన్వయకర్తగా ముందుకు వస్తున్నాను.. అందరి ఆదరాభిమానాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. తిరుపతి రూరల్ ఎంపీపీ వేముల యశోద, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కొత్తపాటి మునీశ్వర్ రెడ్డి, సర్పంచ్ జోగి మోహన్, ఉప సర్పంచ్ వెంకట రమణా రెడ్డి, తహశీల్దార్ మెహబూబా చాంద్‌బీ, సీనియర్ జర్నలిస్ట్ ఆదిమూలం, నాయకులు, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చెక్కును అందజేస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి, నాయకులు

పాకాల: మండలంలోని పలువురు బాధితులకు చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. ఈ సదర్భంగా శుక్రవారం హర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో గాయాలపాలైన వారు, అనారోగ్యంతో బాధపడుతున్న మరికొందరు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సహకారంతో వారికి చెక్కులు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. మొగరాల పంచాయతీ చల్లావారిపల్లికి చెందిన టి.రామచంద్రయ్యకు రూ.24,000, పాకాల పంచాయతీ బజారు వీధికి చెందిన సి.లక్ష్మికి రూ.1,00,000, కమతంపల్లికి చెందిన సి.గాయత్రికి రూ.21,000, దామలచెరువు పంచాయతీ మసీదు వీధికి చెందిన కె.ఫాతిమాకు రూ.26,000, కొత్త ఒడ్డిపల్లి పంచాయతీకి దిగువ గొల్లపల్లికి చెందిన ఎం.సుధాకర్‌కు రూ.2,00,000, చెన్నుగారిపల్లి పంచాయతీకి చెందిన దుర్గాప్రసాద్‌కు(వాళ్ల పాపకు) రూ.2,50,000, మద్దినాయనపల్లి పంచాయతీ కోనేబాయిని ఇండ్లు గ్రామానికి చెందిన డి.భానుప్రసాద్‌కు రూ.50,000 అందుకున్నారు. అడిగిన వెంటనే దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికి సీఎం రిలీఫ్ అందజేశారని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే, తుడా చైర్మన్‌కు రుణపడి ఉంటామని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఎంపీపీ లోకనాథం, వల్లివేడు విక్రమ్‌రెడ్డి, పొలిటికల్ ఇన్‌చార్జ్ పులికేశవమూర్తిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి, కపిలేశ్వర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ లింగయ్య, టి.పవన్‌కుమార్, కళావతి, ఎస్.కస్తూరి, సునీత, రహీం, వినాయక, మనోహర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, ఈశ్వరయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో..

రామచంద్రాపురం: అనారోగ్యంతో బాధపడుతున్న ఆరుగురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన రూ.10.42 లక్షల చెక్కులను తుడా చైర్మన్, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి నల్లందుల సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, జడ్పీటీసీ ఢిల్లీ భానుకుమార్‌రెడ్డిలతో కలసి శుక్రవారం అందజేశారు. రామాపురం గ్రామానికి చెందిన నరేష్‌కు రూ.5 లక్షలు, రేకలచేను గ్రామానికి చెందిన రాజయ్యకు రూ.22వేలు, కుప్పంబాదూరుకు చెందిన గణేష్‌కుమార్‌కు రూ.20వేలు, అనుప్పల్లికి చెందిన వెంకటరెడ్డికి రూ.1.30లక్షలు, కమ్మకండ్రిగకు చెందిన మధుసూదన్‌కు రూ.1 లక్ష అందజేశారు.

పల్లెల్లో ఆధ్యాత్మిక భావన కల్పించడమే లక్ష్యం

చంద్రగిరి: పల్లెల్లో భక్తి పాటలు వినిపించి ఆధ్యాత్మిక వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఆలయాలకు మైక్ సెట్‌లను అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి స్పష్టం చేశారు. శుక్రవారం మండల పరిధిలోని పనపాకం, కల్‌రోడ్డుపల్లి, ఎం.కొంగరవారిపల్లి, ఐతేపల్లి, అగరాల, చంద్రగిరి పంచాయతీ గ్రామాల్లోని పలు ఆలయాలకు, చర్చిలకు, మసీదులకు మైక్‌సెట్‌లను ఆయా ఆలయ కమిటీలకు అందజేశారు. చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ పీపీ సమన్వయకర్త, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పంపిన మైక్‌సెట్ లను ఆయా ఆలయాలకు అందించారు. ఆలయాలు, చర్చిలు, మసీదులకు మైక్ సెట్‌లు అందజేయడం సంతోషించ దగ్గ విషయమని, మోహిత్‌రెడ్డికి దేవతలంతా అండగా ఉంటారని ఆలయ ధర్మకర్తలు, కమిటీ సభ్యులు దీవెనలు అందించారు. ఎంపీపీ హేమేంద్ర కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ యుగంధర్ రెడ్డి, పార్టీ కన్వీనర్ మస్తాన్, డివిజన్ అధ్యక్షుడు దేవారెడ్డి, భోస్ చంద్రారెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.



పనపాకంలో ఆలయానికి మైక్‌సెట్ అందజేస్తున్న చెవిరెడ్డి లక్ష్మి, ప్రజాప్రతినిధులు

రిటైర్డ్ ఎస్ఐ ఇంట్లో దోపిడీ

తిరుపతి రూరల్: తిరుపతిలో దోపిడీ దొంగలు బరితెగించారు. ఒంటరిగా ఉన్న మహిళను కత్తితో బెదిరించి, నోట్లో గుడ్డలు కుక్కి ఇంట్లో బంగారం, వెండి నగలను దోచుకెళ్లారు. తిరుపతి రూరల్ సీఐ తమీమ్ అహ్మద్ తెలిపిన వివరాల మేరకు...తిరుపతి రూరల్ మండలం గాంధీపురం పంచాయతీ శ్రీనగర్ కాలనీలో రిటైర్డ్ ఎస్ఐ ప్రకాష్ నివాసం ఉండేవారు. ఆయన చనిపోయారు. దీంతో ఆయన భార్య లీలావతి ఒంటరిగా జీవిస్తున్నారు. శుక్రవారం తెల్లవారుజామున ముగ్గురు దోపిడీ దొంగలు తలుపులు పగలకొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. లీలావతిని కత్తితో బెదిరించారు. అరవకుండా నోట్లో గుడ్డలు కుక్కారు. అనంతరం బీరువాను తెరిచి 2.50 కిలోల వెండి, 80 గ్రాముల బంగారు నగలను దోచుకెళ్లారు. బాధితురాలు పోలీసులకు సమాచారం అందించారు. తిరుపతి రూరల్ ఎస్ఐ నాగేంద్రబాబు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీం వేలిముద్రలను సేకరించారు.

పల్లెల్లోని ఆలయాలు, మసీదులకు మైక్ సెట్లు

- 22 పంచాయతీల్లో 209 గ్రామాలకు మైక్ సెట్లు వితరణ

పాకాల: మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న ఆలయాలకు, మసీదులకు మైక్ సెట్లు అందజేశారు. శుక్రవారం చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి చేతుల మీదుగా మైక్ సెట్లను అందజేశారు. ఎమ్మెల్యే సహకారంతో మండలంలోని 22 పంచాయతీల్లో 209 గ్రామాల్లో ఉన్న ఆలయాలకు, పలు మసీదులకు ఉచితంగా మైక్ సెట్లను అందజేశారు.



తలారిపల్లిలో ఆలయానికి మైక్ సెట్ అందజేస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

దారి సమస్యకు శాశ్వత పరిష్కారం

మండలంలోని పేరసానిపల్లి గ్రామానికి సుమారు 50 సంవత్సరాలుగా సరైన రోడ్డు మార్గం లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గతంలో గడపగడపకు కార్యక్రమం జరిగిన సమయంలో దారి సమస్యను తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. దారి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే రూ.25 లక్షల బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులను విడుదల చేశారు. శుక్రవారం హర్షిత్‌రెడ్డి చేతుల మీదుగా రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. పేరసాని పల్లి గ్రామస్తులు రోడ్డు సమస్య పరిష్కారం కావడంతో హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక గ్రామస్తులు హర్షిత్‌రెడ్డికి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.

సర్పంచ్‌కు పరామర్శ

భాకరాపేట: అనారోగ్యం కారణంగా ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న దిగవూరు సర్పంచ్ శంకర్‌రెడ్డిని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వారి ఇంటికి వెళ్లి శుక్రవారం పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. అలాగే చిన్నగొట్టిగల్లులకు చెందిన పార్టీ కార్యకర్త అహ్మద్‌ను పరామర్శించి ఆరోగ్యం బాగా చూసుకోవాలని సూచించారు. ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి, సీడీసీఎంఎస్ చైర్మన్ సహదేవరెడ్డి ఉన్నారు.



సర్పంచ్ శంకర్‌రెడ్డిని పరామర్శిస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

220 ఆలయాలకు మైక్‌సెట్ల పంపిణీ



మైక్‌సెట్లు అందజేస్తున్న రఘునాథరెడ్డి, నాయకులు ఊటూకూరి చెంగల్‌రెడ్డి

భాకరాపేట: ఎర్రావారిపాళెం మండలంలోని హిందూ దేవాలయాలు, మసీదులు, చర్చిల కోసం ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి రఘునాథరెడ్డి ద్వారా 220 మైక్‌సెట్లను అందజేశారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వైఎస్ఆర్ సీపీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సొంత నిధులతో మైక్ సెట్లు అందించినట్టు రఘునాథరెడ్డి తెలియజేశారు. గ్రామీణ ప్రజలంతా నిత్యం ఆధ్యాత్మిక గీతాలు వినాలనే సంకల్పంతో మైక్‌సెట్లు అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ ఊటుకూరి రెడ్డెమ్మ చెంగల్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు కరుణాకర్ రెడ్డి, నెరబైలు డివిజన్ అధ్యక్షుడు గుణశేఖర్ రెడ్డి, కమ్మపల్లె పంచాయతీ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, చింతగుంట సర్పంచ్ విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ బాబీ, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులు బడగనపల్లె వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



మైక్‌సెట్ పంపిణీ

ఎన్నికల కోడ్ అమలుపై సమీక్ష

తిరుపతి అర్బన్: సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలుపై చంద్రగిరి ఎన్నికల అధికారి, ఆర్డీఓ నిశాంత్‌రెడ్డి శుక్రవారం సమీక్షించారు. ఆర్‌డీఓ కార్యాలయంలో అధికారులతో ఆయన సమావేశమయ్యారు.